# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

26 బుధవారం, జూన్ 2024 పేజీలు: 08


## ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులందరికీ పనులు కల్పించాలి

### జల్ జీవన్ మిషన్ లక్ష్యాన్ని సాధించాలి - జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్య వసర వస్తువులు పక్కాగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి ఆర్డీవోలు, తహసిల్దార్‌లతో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలన్నారు. గోడౌన్‌ల నుంచి రేషన్ షాపులకు సరుకు రవాణా వేగవంతంగా పూర్తి చేసి జులై 1వ తేదీ నుంచి సరుకుల పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. రేషన్ షాప్ డీలర్లు ఖాళీగా ఉన్నట్లయితే వెంటనే ప్రత్యామ్నా య ఏర్పాటు చేసుకుని సరుకులు పంపిణీ చేపట్టాలన్నారు. ఎండియు వాహ నాల డ్రైవర్లు, ఆపరేటర్ పోస్టులు ఖాళీలు ఉన్నట్లయితే ఇవి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాటు 4లో

## నగర పంచాయతీలో మంచినీరు ఇవ్వాలి

**రోడ్లు డ్రైనేజీ కాలువలు బాగుండాలి**

**తప్పు తెలితే - జైలుకు తప్పదు**

**శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**



కమలాపురం మేజర్‌న్యూస్: గతంలో జరిగిన రోడ్లు డ్రైనేజ్ కాలువలు నాణ్యతలేని పనులపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపిస్తామని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, మంగళవారం స్థానిక నగర పంచాయతీ పరిధిలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ మేరీ అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఆయన రాకతో చైర్మన్ మేరీ వైస్ చైర్మన్ లు మహమ్మద్ సాదిక్ శ్రీనివాసులు రెడ్డి మరియు కౌన్సిలర్లు పూల బొకేతో స్వాగతం పలికారు, సమావేశ ప్రారంభంలో కౌన్సిల్ ఆమోదం కోసం ఐదు పనులకు సంబంధించిన బిల్లులను ప్రవేశపెట్టారు, అందులో ఒకటి మాత్రమే ఆమోదించారు, మిగిలిన నాలుగు పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో కమలాపురం నగర పంచాయతీలో జరిగిన అవినీతిపై ప్రక్షాళన తప్పదని అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు 8లో

## నామినేటెడ్ పోస్టులపై 'గురి'



**అన్నమయ్య జిల్లాలో భారీగా ఆశావాహులు - కష్టపడ్డ వారికే అందలం అంటున్న అధిష్టానం**

**నామినేటెడ్ పోస్టుల కోసం మొదలైన లాబీయింగ్‌లు - అధిష్టానం దృష్టిలో ఉన్న నేతలేవరో?**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఎన్నికల ముగిశాయి, ఫలితాలు వచ్చేసాయి కనివిని ఎరుగని రీతిలో కూటమి ఘనవిజయం సాధించింది. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బిజెపి పార్టీలు కూడా సత్తా చాటడంతో ప్రస్తుతం పాలన ఇప్పుడిప్పుడే ఊపు అందుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఎన్నికలు ముగిసాయి అందులో గెలిచినవారు ఎమ్మెల్యేలు అయ్యారు, ఎంపీలు అయ్యారు. కానీ అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తూ అనేక నష్టం కష్టాలు ఓర్చుకొని పార్టీకి పనిచేసిన వారు ఇప్పుడు నామినేటెడ్ పోస్టులపై గురి పెట్టారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది నాయకులు తాము పడ్డ కష్టానికి అధిష్టానం తమను గుర్తించి నామినేటెడ్ పోస్ట్ కట్టబెడుతుందని ఆశాభావంతో అధిష్టానం పెద్దల ఆశీస్సుల కోసం భారీగా కతరత్తు చేస్తున్నారు. మరి అన్నమయ్య జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో అనేక మంది ఆశావహులు భారీగా ఆశలు పెట్టుకున్నారు.

**అధిష్టానం దృష్టిలో ఉన్నది ఎవరు?**

పార్టీ కోసం కష్ట పడి ప్రస్తుతం అధిష్టానం దృష్టిలో అనేక మంది నాయకులు ఉన్నారని,అందులో ఎవరికి సరిపడ పదవులు వారికి ఇచ్చేందుకు అధిష్టానం సిద్ధమైంది.ముఖ్యం గా టిడిపి తో పాటు జనసేన,బిజెపి పార్టీలు కూడా ప్రభుత్వంలో భాగస్వాములు కావడంతో ఆయా పార్టీలకు సంబంధించిన వారికి కూడా పదవులు కట్టబెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో రైల్వేకోడూరు నియోజకవర్గం నుండి టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, రాజంపేట నుండి బత్యాల చెంగల రాయుడు, చమర్తి జగన్మోహన్ రాజు, రాయచోటి నుండి ద్వారకనాథరెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు, మదనపల్లి నుండి శ్రీరామ్ చినబాబుతో పాటు అనేకమంది నాయకులు రేసులో ఉన్నారు. అయితే ఎవరికి వారుగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా అధిష్టానం ఆలోచనల ప్రకారం పార్టీ కోసం గత ఐదు సంవత్సరాలలో కష్టపడ్డ వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే వివిధ పార్టీల పొత్తులో భాగంగా టికెట్ల సర్దుబాటులో టికెట్ ఇవ్వలేదు పోయిన వారికి టికెట్ల సర్దుబాటులో టికెట్ ఇవ్వలేక పోయిన వారికి కూడా సముచిత స్థానం కల్పించాలని, అలాగే అనేక సంవత్సరాలుగా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన వారికి కూడా నామినేటెడ్ పోస్టులు కట్టబెడితే బాగుంటుందని ఇప్పటికే అధిష్టానం ఆలోచిస్తున్నట్లు సమాచారం. అయితే గతంలో కాకుండా ప్రస్తుతం అధిష్టానం ఆలోచనలు కేవలం పార్టీ కోసం కష్టపడ్డ వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని తెలియజేయడంతో నిజమైన టిడిపి నాయకులు, కష్టపడి అవకాశాలు రాని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరి అన్నమయ్య జిల్లాలో నామినేటెడ్ పోస్టులు ఎవరికి వరిస్తాయో, అధిష్టాన మనసులో ఎవరున్నారో తెలియదు కానీ కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబుతో పాటు లోకేష్ స్పష్టం చేయడంతో అతి త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ 4లో

## కోట్లు నిధులు అభివృద్ధి పనుల పేరిట దుర్వినియోగం



పులివెందుల మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత ఒక్క మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని, వేలాది కోట్ల రూపాయలు అభివృద్ధి పేరిట దుర్వినియోగం చేశారని, అర్హత లేకుండా అనర్హులందరికీ గన్ లైసెన్సులు ఇప్పించారని, పులివెందుల జగనన్న కాలనీలో 50 శాతం మంది అనర్హులకు ఇల్లులు మంజూరు చేశారని, అదేవిధంగా గండి క్షేత్రంలో అన్నదానానికి ఇచ్చిన విరాళాలపై ఎంక్వైరీ చేపిస్తామని, వైకాపా పాలనలో ప్రజలు ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్క అధికారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అనుమతులు లేకుండా వైకాపా కార్యాలయాలను ఇంద్ర భవనాల మాదిరి నిర్మించి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. వైకాపా నాయకులు మాత్రం అన్ని అనుమతులతోనే నిర్మిస్తున్నట్లు చెప్పడం హాస్యాస్పదమన్నారు .రాష్ట్రం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలలో వైకాపా కార్యాలయాలను నిర్మించేందుకు భూమిని ఏడాదికి వెయ్యి రూపాయలు చొప్పున లీజుకు తీసుకొని అనుమతులు లేకుండా నిర్మించడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో అధికారులు అనుమతులు లేవని నోటీసులు ఇవ్వడం జరిగింది అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో భద్రత కల్పించడం తెలుగుదేశం పార్టీ గొప్పతనం అన్నారు.అలాగే కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల ను హింసించిన, దౌర్జన్యం చేసిన అధికారులను వదిలే ప్రసక్తి లేదని, గతంలో వైకాపాకు అనుకూలంగా పనిచేసిన అధికారులు ఇప్పుడు తాము తెలుగుదేశం పార్టీ అని అంటున్నారని అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు. అలాంటి అధికారులపై విచారించి తగు చర్యలు తీసుకుంటారన్నారు అలాగే వేలాది కోట్లు నిధులు అభివృద్ధి పనుల పేరిట దుర్వినియోగం చేశారని గతంలో అభివృద్ధి పనులపై విచారణ చేపట్టాలని వినతి పత్రాలు అందజేసిన ఫలితం శూన్యమన్నారు. అధికారం అడ్డబెట్టుకొని ఇష్టానుసారం పనులు 8లో

## బద్వేలు నియోజకవర్గంలో ఎన్నికల నిధులు స్వాహా..!

బద్వేల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ . పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక నిధులు కేటాయించడం అందరికీ తెలిసిన విషయమే. అందులో భాగంగా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని 6 మండలాల నందు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల వ్యయం అనే పద్ధతి పై సుమారు 1 కోటి 80 లక్షలు రూపాయలు ఎలక్షన్ కమిషన్ మంజూరు చేసినట్లుగా తెలుస్తుంది. ఇందులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరో కీలకమైన క్రింది స్థాయి అధికారి చేతివాటం చూపించి నిధులు స్వాహా చేసినట్లు తెలియ వచ్చింది. ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి లిఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ ఏమాత్రం ఇవ్వలేదు. సాక్షాత్తు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డ్యూటీ చార్జర్. డ్యూటీ ఆర్డర్ కాపీలు, మౌలిక ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల రెవెన్యూ సిబ్బందితో పాటు కిందిస్థాయి ఉద్యోగులతో బద్వేల్ కేంద్రంతోపాటు జిల్లా కేంద్రమైన కడప కలెక్టరేట్ నందు కూడా ఈవీఎంల వద్ద రాత్రింబవళ్లు రోజుల తరబడి కష్టించి. శ్రమించారు. వీరికి కనీసం రవాణా బత్యం కూడా చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం. ఇవి వారి సొంత ఖర్చులతో విధులు నిర్వహించారు. లిప్రత్యేకించి ఈలి లిఎన్నికల నిధులకు ఆడిట్‌లి లిఉండదనే నిర్లక్ష్యంతోలి లిసామాగ్రిలి లికొనుగోలు విషయంలో కూడాలి తప్పుడు బిల్లులు చూపించి నిధులు పెద్ద ఎత్తునలి లిస్వాహా చేశారు. ఇది ఈ దఫా ఎన్నికలే కాదు గతంలో 4లో

సూర్య
www.suryaa.com
26 బుధవారం, జూన్ 2024

# నాటి ఎమర్జెన్సీ దేశచరిత్రలో క్షమించరాని తప్పిదం

## డాక్టర్ పసుపులేటి శంకరయ్య స్పష్టం




కురబలకోట,మేజర్ న్యూస్ : నాటి ఎమర్జెన్సీ రోజులు దేశచరిత్రలో క్షమించరాని తప్పిదమని డాక్టర్ పసుపులేటి శంకరయ్య స్పష్టం చేశారు. అంగళ్లు సమీపంలోని గోల్డెన్ వ్యాలీ కళాశాలలో మంగళవారం జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసుపులేటి శంకరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఆర్థిక సంక్షోభంలో కానీ, మన దేశంపై యుద్ధం ప్రకటించినప్పుడు కానీ అంతర్గత భద్రత ప్రమాదంలో ఉన్నప్పుడు గానీ,ప్రకటించాల్సిన ఎమర్జెన్సీని ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ ఒక నియంత పోకడలో భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ ప్రజా సమస్యలపై గొంతెత్తే ప్రతిపక్షాలను అణిచివేయడానికి ఎమర్జెన్సీని వాడుకున్నారని ఆరోపించారు. గతాన్ని మరిచిన వాడికి భవిష్యత్తు లేదన్నట్టుగా ఈ దేశం యొక్క చరిత్రలో చీకటి అధ్యాయమైన పత్రికల్ని వార్తలు రాయనీయకుండా ప్రతిపక్షాలు మాట్లాడకుండా చేసినటువంటి కాంగ్రెస్‌ని సమీప భవిష్యత్తులో కూడా మనం ఆదరించకూడదని విషయాన్ని మర్చిపో కూడదని తెలియజేశారు. దానికి తగినవిధంగా తర్వాతే ఎన్నికలలో చిత్తుచిత్తుగా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన విషయాన్ని ప్రజా తిరుగుబాటు తమ ఓటు ద్వారా ఎలా ఉపయోగించుకోవచ్చు ప్రజల యొక్క ఆవేశం సరైన సమయంలో ఎలా వస్తుందో ప్రజాస్వామ్యతంగానే చూపించారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాలకు పెద్దన్న పాత్ర పోషిస్తుం దన్నారు. అనంతరం సభాధ్యక్షులు సాయిలోకేష్ మాట్లాడుతూ శంకరయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడం ఆనందదాయకమన్నారు. సనాతన ధర్మానికి న్యాయవ్యవస్థకు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన తీరుపట్ల ఆయనకున్న అవగాహన ముందుచూపు రాబోయే తరానికి ఉపయోగ మన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కో–ఆపరేటివ్ సెల్ కన్వీనర్ గోపాల్ రెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీలత,రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, కృష్ణ యాదవ్,కిసాన్ మోర్చా రాయల సీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్లు భగవాన్, మదన్మో హన్, శంకర్ రెడ్డి, శోభారాణి,గోరంట్ల రమేష్, రజాక్ పాల్గొన్నారు.

# తాగునీరు, వీధిలైట్లు సమస్య పరిష్కరించండి




ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని కదిరి రోడ్డులో గత ఆరు నెలలుగా తాగు నీటి సమస్య ఎదుర్కొంటున్నామని మా సమస్యకు పరిష్కారం చూపాలని ఇప్పటికే మూడుసార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నామని అయినా ఫలితం లేకుండా పోతుందని మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద కాళీ బిందెలతో నిరసన తెలి పారు. మా వీధులలో గత కొంతకాలంగా వీధిలైట్లు కూడా వెలగడం లేదని రాత్రి వేళలో ఇంటి బయట రావాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని అన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలచంద్రచారికి కలసి వినతిపత్రం అందజేశారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ఘనంగా బోయకొండ గంగమ్మ జాతర



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో మంగళవారం శ్రీ బోయ కొండ గంగమ్మ గ్రామ దేవతగా పిలుచు కునే భక్తులు అమ్మ వారికి మొక్కుబడిగా జ్యోతులు బాణాలు ఊరేగింపుగా తీసుకెళ్లి, అమ్మవారికి (పొట్టేలు) బలి హరణాలు జరిపి మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా పద్ధతి ప్రకారం జరుపుకునే బోయకొండ గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమానికి ఆలయ పెద్దలు నర్సరీ యజమానులు, వినాయక నగర్ గాజుల వంశస్థులు, సమీప గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చు వివరాలపై ఒకరోజు శిక్షణ

## డిఆర్వో గంగాధర్ గౌడ్

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: వైయస్సార్ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు ఆధ్వర్యంలో శాంతియుతంగా విజయవం తంగా నిర్వహించామని డి ఆర్ ఓ తెలిపారు.మంగళవారం జిల్లా పరిషత్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని నియోజక వర్గాల అసెంబ్లీ అభ్యర్థులకు,పార్లమెంటు అభ్యర్థులకు, ఎన్నికలఏజెంట్లకు ,జిల్లా ఎక్స్పెం డిచర్ మానిటరింగ్ సిబ్బందికి ఎన్నికల ఖర్చుల వివరాల (అకౌంట్ రికన్సిలి యేషన్) పై జిల్లా ఎక్స్పెండేచర్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను డి.ఆర్వో గంగాధర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా డి.ఆర్వో గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు 2024 లో జిల్లాలో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు పార్లమెంట్ అభ్యర్థులు తమకు సంబంధించిన ఎన్నికల జమా ఖర్చుల వివరాలను డిస్ట్రిక్ట్ ఎక్స్పెండిచర్ మానిటింగ్ కమిటీకి సబ్మిట్ చేయాలని తెలిపారు.జిల్లాకు ఈనెల జూన్ 29 తేదీ నుండి జూలై 6 వరకు రాష్ట్ర ఎన్నికల ఎక్సపెన్డేచర్ అబెర్సర్వర్ రానున్న నేపథ్యంలో 77 ఆర్‌పిఏ ఆక్ట్ 1971 ఎన్నికల నియమావళి ప్రకా రం పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తమ జమ ఖర్చులు వివరా లు, బిల్స్, వోచర్లు బ్యాంక్ పుస్తకాలు సరైన క్రమంలో జూలై 3 తేదీలోపల సబ్మిట్ చేయాలని తెలి పారు. ఎన్నికల పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు రిజిస్టర్లు –ఏ బీసి అబ్స్ట్రాక్ట్ స్టేట్మెంట్స్ పార్ట్స్ –1,2,3,4, ఎక్సపెండెచర్ వివరాలు –షెడ్యూల్ 1 నుండి 11 ఖచ్చితంగా సరిచూసుకొని అన్నింటి పైన పోటీ చేసిన అభ్యర్థి సైన్డ్ కాపీతో సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల జమా ఖర్చుల వివరాలైన బిల్స్, వోచర్స్, ఎక్సప్లేనేటరీ నోటు అన్ని ఒరిజినల్ ఫార్మాట్ లో సమ్మిట్ చేయాల న్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులే కాకుండా పోటీ చేసినా ప్రతి అభ్యర్థి ఎన్నికల అకౌంట్ ఖర్చులను చూపాలన్నారు. రూల్ 86 ప్రకారం దేని కోసం ఖర్చు చేశారు తేదీతో సహా తెలియజేయాలని అన్నారు. నామినేషన్ తేదీ నుండీ ఎన్నికల ఫలితాల తేదీ వరకు అభ్యర్థులు బిల్లులు చెల్లించినవి,ఇంకా



చెల్లించాల్సినవి కూడా ఖర్చుల వివరాల్లో పొందుపరచాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి రూల్ 90 ప్రకారం మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అభ్యర్థికి సంబంధించి ఎన్నికల ఖర్చులు 40 లక్షల లోపు, పార్లమెంట్ అభ్యర్థికి సంబంధించి 95లక్షలలు లిమిట్ ఉంటుంద న్నారు. అభ్యర్థులకు వచ్చిన సోర్స్ ఆఫ్ ఫండ్ పైన ఎన్నికల జమా ఖర్చుల్లో తెలపాల్సి ఉంటుందన్నారు. ఈనెల 27 వతేది నుండి ఉదయం 10.30 నుండి 5 వరకు అకౌంట్స్ రిసెప్షన్ టీం (ఆర్టీ) సిబ్బంది కలెక్టరేట్ వీడియో కాన్వరెన్స్ హాలులో అందుబాటులో వుంటా రని తెలిపారు. ఎన్నికల జమా ఖర్చులపై కచ్చితంగా వివరాలు తెలపాలని ఒరిజినల్ కాపీలు సబ్మిట్ చేయాలని లేకపోతే సెక్షన్ 10ఎ కింద మూడు సంవత్సరాల లోపల గెలిచిన అభ్యర్థులు డిస్క్వాలిఫై అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఏజెంట్లు అకౌంట్ జమా ఖర్చులు సబ్మిట్ చేసిన తర్వాత అకౌంట్ స్క్రూటిని టీం అకౌంట్ ఖర్చుల వివరాలను చెక్ చేయడం జరుగు తుందన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి వచ్చేనెల 12 జూలై లోపల రాష్ట్ర ఎన్నికల అధికారికి సబ్మిట్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఏజెంట్లు డిస్టిక్ ఎక్స్పెండిచర్ మానిటింగ్ కమిటీ వారికిఅకౌంట్ రికన్సోలేషన్ వివరాలపై సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎక్స్పెండేచర్ నోడల్ ఆఫీసర్ జి నాగరాజరావు, డిసీఓ శుభాషిణి, జిల్లా అడిట్ ఆఫీసర్ మంజుల వాణీ, డిస్టిక్ కోపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఎన్నికల ఏజెంట్లకు, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సిబ్బందికి పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో భార్యను భర్తే హత్య చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... బి. కొత్త కోట మండలం, నాయన బావి పంచాయతీ, పత్ర వారిపల్లికి చెందిన రవి తన చెల్లెలు అన్నపూర్ణను తన బావ మల్లికార్జునకు ఇచ్చి వివాహం చేశారు. తన బావకు ఇద్దరు భార్యలు ఉన్నారు. అందులో మొదటి భార్య అన్నపూర్ణ (30)రెండో భార్య కర్ణాటక చెందిన మహిళను, ఇద్దరు భార్యలతో కలసి బి. కొత్తకోట మండలం కంటే వారిపల్లి వద్ద సంవత్సరం కాలం కాపురం చేశాడు. అక్కడ వారి ఇద్దరి మధ్య గొడవలు రావడంతో మల్లి కార్జున తన రెండో భార్యను బాగేపల్లికి తీసుకొని వెళ్లి కాపురం పెట్టి, మొదటి భార్యను తన అమ్మ ఊరైన పత్రవారిపల్లిలో కాపురం పెట్టాడు. మల్లికార్జున పత్రవారి పల్లిలో అన్నపూర్ణ వద్దకి అప్పుడప్పుడు వచ్చి పోతూ ఉండేవాడు. ఆయన రెండు వివాహాలు చేసుకున్న గొడవలు కారణంగా రెండో భార్య బాగేపల్లిలో తన ఇద్దరు పిల్లలతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. ఈ కేసులో జనవరి నెలలో జైలుకు వెళ్లి వచ్చిన మల్లికార్జున తన మొదటి భార్య వల్లనే రెండో భార్య, పిల్లలు చనిపోయినారని అనుమానంతో అన్నపూర్ణను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో ఆమెను మదనపల్లికి రమ్మని చెప్పి అక్కడ నుండి బాగేపల్లికి పిలుచుకొని వెళ్లాడు. భార్యాభర్తలు మళ్లీ గొడవపడి భార్యను మీ అమ్మ ఇంటి వద్ద వదిలేస్తా నని తీసుకొని వచ్చి బి.కొత్తకోట – మదనపల్లి మార్గమధ్యలోని జమాలమ్మ దర్గా సమీపం గౌస్ మొహిద్దిన్ బీడు భూమిలో తన భార్యను తీసుకెళ్లి చేతులతో గొంతు పిసికి చంపేసి పత్రవారిపల్లికి చెందిన మహేష్‌కు చెప్పి నిందితుడు పరారయ్యాడు. ఈ విషయంపై మృతురాలి అన్న రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

# ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి



పులివెందుల మేజర్ న్యూస్ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఈవో జి. కిష్టప్పకి వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ విధివిధానాలను తుంగలో తొక్కుతూ విచ్చల విడిగా ఫీజులు వసూళు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారు అని విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్ రకరకాల పేరుతో ఫీజులు వసూళ్లు చేయడం దారుణం అన్నారు. ఉన్నత అధికారులు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసు కోవాలని విద్యార్థి విభాగం నాయకులు అధికారులను కోరారు

# అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు




పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : పెద్దమండ్యం మండలములోని మీసేవ కేంద్రాలను మంగళవారం డిఎల్డిఓ లక్ష్మీపతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మీ సేవకు వచ్చిన విని యోగదారుల వద్ద ప్రభుత్వం నిర్ణహించిన రుసుము కన్నా అధిక మొత్తంలో రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పు అని తెలిపారు.మీసేవలో ప్రతి ఒక్క లావాదీవి రిజిస్టార్ లో నమోదు చేయాలనీ ఆయన నిర్వాహకులకు సూచించారు.మీసేవలో ఇకనుంచి ప్రభుత్వం వివిధ పథకాలు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్ మీసేవ నిర్వాహలు సుభాహన్, రఫీ పాల్గొన్నారు.

# సచివాలయాల పై మాజీ సీఎం ఫోటోలు తొలగించండి

## కాడే శ్రీనివాసులు నాయుడు



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలో ఉన్న గ్రామ సచివా లయాల నేమ్ బోర్డ్‌తో ఉన్న జగన్మోహన్‌రెడ్డి చిత్రాలు, పూర్తిగా తొలగించాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఇంకా గ్రామ సచివాలయంలో మునుపటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ఇంకా దర్శనమిస్తున్నాయి కూటమి కార్యకర్తలు సహనంతో వున్నారు కనుక తక్షణమే తొలగించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మండిపడ్డారు మా కార్యకర్తలు మా కూటమి నేతలు శాంతియుతం గా ఉన్నామని కొన్ని మండలాల్లో జరుగుతున్న పరిమాణాలు అధికారులు గమనించాలని అలాంటివి మన మండలంలో జరగకుండా తక్షణం చర్య తీసుకుని మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించాలని ఆయన అన్నారు ప్రతి గ్రామ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫోటోలు తక్షణమే పెట్టాలని ఆయన మండల అధికారులను కోరారు.

# జీవో 117ను రద్దు చేయాలి

## ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఎస్టీయు నాయకుల విజ్ఞప్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రభుత్వ ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో 117ను రద్దు చేయాలని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషాను ఎస్టీయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన కోరారు.కూటమి ప్రభుత్వం జీవో 117ను రద్దుచేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని,దానికి అనుగుణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దుచేసి ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పాత పద్ధతిలో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయడం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచ వచ్చునని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతోపాటు సమాంతరంగా తెలుగు, ఉర్దూ మాధ్యమాలను కొనసాగిం చాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసన మండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ వీలైనంత వేగంగా కోర్టు కేసులకు ఆస్కారం లేకుండా మెగా డీఎస్సీలో నియామకాలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి, అవసరం లేని యాపులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు.స్థానిక ఎస్టీయు భవన్ నందు ఎస్టీయు నాయకులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాను సన్మానించారు. కార్యక్రమంలో పోకల మధుసూదన, గంట మోహన్, కడియాల మురళి, రాజారెడ్డి, నరసింహులు, ఆర్.వి.రమణ, శేఖర్‌రెడ్డి, రమేష్‌బాబు, భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టిన అధికారులు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు గ్రామ పంచాయితీ నందు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని గత సంవత్సరం చిలముకూరు ఎంపీటీసీ 2 నవీన్ జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడంతో వాటికి సంబంధించి మంగళవారం జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. పంప్ ఆపరేటర్ అయినా వ్యక్తి తన విధి నిర్వహణ చేయకుండా స్వీపర్‌గా పనిచేసే వ్యక్తిని పంపు ఆపరేటర్‌గా నియమించి కార్యాలయంలోని అధికారం అంతా తన గుప్పెట్లో పెట్టుకొని కోట్ల రూపాయలు అవినీతి చేశాడన్న ఫిర్యాదు పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని అధికారులు తెలి పారు. ప్రస్తుతం స్వీపర్‌గా ఉంటూ పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తిని విచారించగా గత 18 సంవత్స రాలుగా పంప్ ఆపరేటర్‌గా పని చేస్తున్నానని విచారణ అధికారులు ఎదుట విచారణలో తెలిపారని అధికారులు తెలిపారు. ఎంపీటీసీ నవీన్ కుమార్ ఫిర్యాదులో భాగంగా 2018 నుండి మార్చి 2024 వరకు గ్రామ పంచాయతీ నందు జరిగిన పనులు సిసిరోడ్లు, కాలువల నిర్మాణం, కొత్తగా వేసిన బోర్లు, పైపు లైన్లు, కొత్త మోడల్ కొనుగోలు సామాగ్రిని నమ్మినందుకు ఎంత మొత్తము గ్రామపంచాయతీకి చెందినదో తెలపాలని, గ్రామ పంచాయతీకి ఐసిఎల్ ఫ్యాక్టరీ వారు ఇచ్చిన విరాళాల వివరాలు కూడా తెలపాలని కోరునట్లు అధికారులు తెలిపారు. వారు కోరిన విధంగా విచారం పూర్తి చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని డిఎల్‌పిఓలు మస్తాన్ వల్లి, విజయభాస్కర్, విఓఆర్‌డిలు షాకీర్ అలీఖాన్, హరికృష్ణ యాదవ్‌లు తెలియజేశారు. అనంతరం ఎంపీటీసీ నవీన్ కుమార్ మాట్లాడుతూ 2021 సంవత్సరం నుండి చిలమకూరు పంచాయతీ నందు అవినీతి విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, 2022 సంవత్సరంలో విచారణ చేపట్టి కొంత మొత్తాన్ని రికవరీ చేశారని, పూర్తి విచారణ చేయాలని ఇప్పటి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దృష్టికి ప్రజాధనం అవినీతిమయం అయిందని తెలుపగా స్పందించారని ఎంపిటిసి నవీన్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలఅంక్కిరెడ్డి, సత్యం తెలుగుదేశం నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, మహేష్, అరవింద్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయ శేఖర్‌రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి స్వామి, బదిలీపై వెళ్లిన కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 30న నెలనెలా సీమ సాహిత్యం

కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: యోగివేమన విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 133వ సదస్సును ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఈ 133వ సదస్సులో 'రాయలసీమ నదీ సాహిత్యం' (రెండవ ప్రసంగం) అనే అంశంపై గ్రౌండ్ వాటర్ వాటర్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ విశ్రాంత సంచాలకులు ఎ.వరప్రసాద రావు ప్రసంగిస్తారన్నారు

# రైతులు ప్రొద్దుతిరుగుడు సాగుపై దృష్టి పెట్టండి

## వ్యవసాయ శాఖ ఏడి శివశంకర్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని కోటకొండ, కుక్కరాజుపల్లి, ఎద్దులవారిపల్లె పంచాయతీల్లోని మంగళవారం వేరుశనగ పంట పొలాలు మదనపల్లి వ్యవసాయ శాఖ ఏడి శివశంకర్, తంబళ్లపల్లె ఏవో రమణకుమార్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి డివిజన్లోని పడమటి మండలాలలో రైతులు ప్రొద్దు తిరుగుడు పంటల సాగుపై దృష్టి సారించి అధిక దిగుబడులు పొందా లని మండలంలో వేరుశనగ విత్తనం సాగు చేసుకోవాలని సూచించారు.అనంతరం స్థానిక రైతుల సమస్యలపై వారిని అడిగి తెలుసుకున్నారు. మదనపల్లి డివిజన్లోని ఎనిమిది మండలాలలో 27557 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 130 క్వింటాళ్ల కందులు, 700 కింటాళ్లు జలము, 200 కింటాళ్లు జీలుగ విత్తనాలు సబ్సిడీతో పంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఏడాది 300 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు విత్తనాలు ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. తంబళ్లపల్లె మండలంలో 5300 క్వింటాళ్లు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ జరిగిందని 18క్వింటాళ్ల కందులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రైతులు పంట మార్పిడిలో భాగంగా నంద్యాల యూనివర్సిటీలో నిపుణుల పరిశోధనలో 1012 రకం హైబ్రిడ్ ప్రొద్దుతిరుగుడు విత్తనాలు ఎంపిక చేశారని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ వేరుశనగ సాగు 50వేల ఎకరాలు కాగా ఇప్పటికీ 7000 ఎకరాలు సాగినట్లు తెలిపారు. తంబళ్లపల్లెలో 48ఎకరాలకు గాను కేవలం 300 ఎకరాల్లో వేరుశనగ విత్తినట్లు తెలిపారు. ఆర్బికేలలో రైతులకు డిఏపీ, యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా భూసార పరీక్షలలో భాగంగా ఒక్క ఆర్ బి కే సెంటర్ నుండి 42 శాంపిల్స్ మండల స్థాయిలో 510 శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపనున్నట్లు తెలిపారు. వారి వెంట ఏ ఈ ఓలు సురేష్, అంబేద్కర్, శిరీష, రైతులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్



బద్వేలు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బద్వేలులో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పిఆర్సీ విషయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.12వ పిఆర్సీ అమలులో సైతం కమిషన్‌ను నియమించి కాలయాపన చేశారే తప్ప, విధివిధానాలను రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించి,ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలను పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు ప్రస్తుతంఉద్యోగ,ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. 12వ పిఆర్సీ కమిషన్ డాక్టర్,మన్మోహన్ సింగ్ కమిషన్ బాధ్యతలకు రాజీనామా చేసినందున పిఆర్సీ అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని తెలిపారు.జాప్యం కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోకుండా తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటిచాలని కోరారు ప్రభుత్వపాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగుమాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. బోధనకు ఆటంకం కలగజేసే వివిధ రకాల యాప్ లను రద్దుచేసి, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు.ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయుని, వ్యాయామోపాధ్యాయుని పోస్టులను మంజూరు చేయాలన్నారు.1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యమాల సందర్భంగా గతప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎన్.పవన్ కుమార్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలి

## డిఎంహెచ్‌వో నాగరాజు



కడప మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా వుండాలని డిఎంహెచ్‌వో నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అవేర్నెస్ ప్రోగ్రాం సందర్భంగా కడప నగరంలో, రామరాజు పల్లెను సందర్శించి అక్కడి ప్రజలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రై డే ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి నాగరాజు అన్నారు. వర్షాకాలం కావడం వల్ల దోమలు ఎక్కువ అయ్యే అవకాశం ఉండటం వల్ల వాటి నుండి సక్రమించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కనుక ప్రజలు వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. తద్వారా ప్రజలు ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయని కనుక దోమలు పెరగకుండా ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. సాధారణంగా దోమలు నీటిపై గ్రుడ్లు పెడుతూ వుంటాయని, ప్రజలు తమ పరిసరాల్లో పాతటైర్లు, ఉపయోగించని కూలర్లు, ఉపయోగించని రోళ్ళు, నీటి తొట్టెలు, మూతలేని నీటి ట్యాంకులు, ఖాళీ పూలకుండీలు ఉంచుకోవటం వల్ల, ఎక్కడ పడితే అక్కడ టెంకాయ చిప్పలు, ప్లాస్టిక్ కాఫీ కప్పులు వేస్తువుంటారని వర్షాలు పడినప్పుడు వాటిలో నీరునిల్వ ఉండటంవల్ల అవి దోమలు గ్రుడ్లు పెట్టడానికి అనువుగా వుండి ఆ గ్రుడ్లు పగిలి నీటిలో పురుగుల్లా లార్వాలు కదులుతూ వుంటాయని తద్వారా డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, మేదడు వాపు వ్యాధు లు వచ్చే అవకాశం ఉందని కనుక ప్రజలు వారానికి ఒకమారు పైన తెలిపిన పనికిరాని వస్తువులను నీరు నిల్వలేకుండా చేసు కోవాలని, రోజు ఉప యోగించే నీటి తొట్టెలను బాగా కడిగి ఆరబెట్టుకుని ఒక రోజు తదుపరి వాడుకోవాలని తెలియ చేసారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, జిల్లా మలేరియా కార్యాలయము నుండి ఆరోగ్య విస్తరణాధికారి పి.శివశంకర్‌రెడ్డి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగలక్ష్మీరెడ్డి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర, సమాజ ఆరోగ్యఅధికారి సుకుమారన్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కూతురు భూమి అన్యాక్రాంతం

## పోలీసులకు, రెవెన్యూ అధికారులకు తెలిపిన ఫలితం శూన్యం

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆవేదన



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చెన్న రాజుపోడు గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 956/1 ఐదు ఎకరాల 33 సెంట్లు మామిడి తోటను పగడాల శశికాంత్ అనే వ్యక్తి దౌర్జన్యంగా పంట సాగును మామిడి తోటను స్వాధీనం చేసుకుని పలు రకాల ఇక్కట్లకు గురి చేస్తున్నాడని రిటైర్డ్ జవాన్ వెంకట్రామరాజు విలేకరుల వద్ద విలపించారు. ఆయన వివరాల మేరకు గత 23 సంవత్సరాల క్రితం 5ఎకరాల 33 సెంట్లులో టేకు మామిడి బోరు మోటరు అన్ని తన కూతురు అయిన లక్ష్మీ జోష్నాకు ఏర్పాటు చేశానని, అయితే తాను విదేశాలలో, తన కూతురు హైదరాబాదు నందు ఉన్న సందర్భంలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు చెందిన అల్లుడు దౌర్జన్యంగా మామిడి తోటను ఆక్రమించి పంటను కోసుకొని వెళుతున్నాడని, వెంకట రామరాజు తెలిపారు. దీనిపై స్థానిక కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదని అదే విధంగా తాసిల్దార్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేస్తే ఎటువంటి చర్యలు చేపట్టలేదని వెంకట రామరాజు ఆవేదన చెందారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తన కూతురికి చెందిన 5.33 మామిడి తోటను తిరిగి అప్ప గించాలని, లేని పక్షంలో ప్రజాసంఘాలతో ఉద్యమాలను లేవదీస్తానని ఆయన విలేకరులకు తెలిపారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం బడికి వెళ్లవలసిన పిల్లలు ఎక్కడైనా బడికి వెళ్లకుండా ఉంటే కచ్చితంగా అలాంటి వారిని బడిలో చేర్పించడానికి మండల విద్యాశాఖ ఎప్పుడూ కూడా ముందంజలో ఉంటుందని ఎలాంటి పరిస్థితుల్లో కూడా వారు బయట ఉండకూడదని బడిలోనే ఉండాలని తెలియజేశారు ఈరోజు సిఆర్పి చంద్ర పర్యవేక్షణలో ఎంఈఓ కోదండ నాయుడు ఆధ్వర్యంలో పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిపించడం జరిగింది ఎవరైనా చిన్నపిల్లలు వారి షాపుల్లో పనిచేపించుకోవడం గాని పనికి తీసుకెళ్లడం గాని చేయకూడదని అలా చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు మంజు భార్గవి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# రూ.10తో పరేషాన్!. మార్కెట్లో తగ్గిన నోటు చలామణి

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు ,వ్యాపారస్తులు
## పది రూపాయల నాణ్యం
## వ్యాపారస్తులు తీసుకోకపోవడానికి కారణాలు ఏమి ?

పులివెందుల మేజర్ న్యూస్ : మార్కెట్లో రూ.10 నోటు చలామణి తగ్గింది. వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. దశాబ్దాల క్రితం సాధారణ కొనుగోలుకు 5, 10, 20, 25, 50 పైసల నాణేలు చలామణిలో ఉండేవి.కాలక్రమేణా అవి కనుమరుగై రూపాయి ప్రామాణికంగా చలామణిలోకి వచ్చింది. క్రమంగా ధరల పెరుగుదల కారణంగా రూ.1, 2, 5ల నాణేలు ఉన్నా కొంతకాలంగా రూ.5లు, రూ.10లు ప్రామాణికంగా నడుస్తోంది. వ్యాపారులు ఏదైనా వస్తువు విలువ చెప్పేటప్పుడు రూ.5కు రెండు, రూ.10లకు మూడు అని చెబుతున్నారు. దీంతో కిరాణ, ఫ్యాన్సీ, కూరగాయలు, ఇతర అన్ని సాధారణ వ్యాపారాల్లో రూ.10 ప్రాధాన్యం పెరిగింది. ప్రస్తుతం రూ.10ల నోటు విపణిలో అందుబాటులో లేక వ్యాపారులు, ప్రజలుగగ్గోలు పెడుతున్నారు.

**పెరిగిన ఆన్‌లైన్ చెల్లింపులు**

కరోనా తరువాత డిజిటల్ చెల్లింపులు పెరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆన్‌లైన్ చెల్లింపులకు అలవాటు పడిపోయారు. ఏ దుకాణానికి వెళ్లినా, ఏ వస్తువు కొనాలన్నా డిజిటల్ చెల్లింపులు పని చేస్తున్నాయా? అనే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి చెల్లింపులకు ఫోన్‌పే, గూగుల్‌పే వంటివి ప్రత్యేకంగా వ్యాలెట్ రూపంలో సులభతర చెల్లింపులు అనుమతిస్తున్నాయి. వీధి వ్యాపారులు, చిన్న దుకాణాల్లో సైతం డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. దీంతో రూ.5, రూ.10ల లావాదేవీలకు కూడా వినియోగదారులు నోట్లు ఇవ్వడంలేదు. క్రమంగా రూ.10ల నోటు బదలాయింపు జరగకపోవడం వల్ల వ్యాపారులు, వినియోగదారుల వద్ద అందుబాటులో లేకుండా పోయింది. విపణిలో ప్రస్తుతం చిరిగిన రూ.10 నోట్లు దర్శనమిస్తుండటం గమనార్హం.

**ఎక్కడ ఆగిందో?**

రూ.10లు మార్కెట్లో చలామణి తగ్గడంలో అసలు సమస్య ఎక్కడ ఉత్పన్న మైందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు సైతం ఈ పరిస్థితిపై ఓ అంచనాకు రాలేకపోతున్నారు. ఎవరైనా వినియోగదారుడు చిరు వ్యాపారుల వద్ద ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు రూ.100ల నోటు ఇస్తే వ్యాపారులు తిరిగి ఇవ్వాల్సిన చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో రూ.1, రూ.2ల చెల్లింపులకు బదులు చాక్లెట్లు, బిస్కెట్లు వంటివి ఇచ్చేవారు కానీ రూ.10లకు ఏమి ఇవ్వాలని వ్యాపారులు ఆలోచనలో పడ్డారు. ఇస్తే వినియోగదారుడు ఎలా స్పందిస్తారనే ఆందోళన వారిలో ఉంది. భారీ మొత్తాల చెల్లింపుల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. పెద్ద మొత్తంలో లావాదేవీలకు డిజిటల్ చెల్లింపులు జరిగితే వినియోగదారులు, వ్యాపారులు పన్నుల పరిధిలోకి వస్తామని ఆందోళన చెందుతుండటమే ఈ పరిస్థితికి కారణం. చిన్న మొత్తాల చెల్లింపుల కారణంగా కొన్నిసార్లు యూపీఐ సర్వర్‌లపై భారం పడి పని చేయని పరిస్థితి నెలకొంటోందని వ్యాపారులు చెబుతున్నారు. ఒక టీ తాగితే పది రూపాయలు అవుతుంది 50 రూపాయలు గాని వంద రూపాయలు గాని అతనికి ఇస్తే చిల్లర లేదు అంటున్నాడే తప్ప మా దగ్గర సరిపడే చిల్లర ఉందని అనడం లేదని ప్రజలు అంటున్నారు. చిన్నచిన్న వస్తువులు కొనాలంటే కచ్చితంగా 10 రూపాయల నోట్లు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో పది రూపాయల బిల్లలు చెల్లేవి కానీ పట్టణంలో ఎక్కడైనా గాని పది రూపాయల నాణ్యాలు ఇస్తే పది రూపాయల నాణ్యం చల్లదని దుకాణాల్లో యజమానులు అంటున్నారు. పది రూపాయల మన్యం ఆర్బిఐ వాళ్ళు ముదిరించేదే కదా ఇతర రాష్ట్రాల్లో చెందుతూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్లో ఎందుకు చెల్లలేదని ప్రజలు అంటున్నారు. పది రూపాయల బిల్లలు చెల్లుబాటులోకి వస్తే చాలామంది దగ్గర ఇండ్లల్లో 20 ,30రూపాయలు పది రూపాయల నాణ్యాలు కచ్చితంగా ఉన్నాయి. పది రూపాయల నోట్ల కొరత తగ్గాలంటే 10 రూపాయలు నాణ్యాలు చెన్నుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. పది రూపాయల ధాన్యాలు చెల్లవు అనే దుకాణ యజమానులపై కేసు నమోదు చేస్తే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు 10 రూపాయల నన్యాలను తీసుకుంటారని ప్రజలు అంటున్నారు. అలా తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే నాణ్యాలు ఇళ్లలో ఉండేటివి బయటికి వస్తాయని, పది రూపాయల నోట్లు రాకుండా కూడా ఈ పది రూపాయల నాణేలతో సరిపెట్టుకోవచ్చని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా పనికి మతం మీద పది రూపాయల కొరత ఏర్పడిందని చెప్పవచ్చు.




# శ్రీ నాగేశ్వర స్వామి,శ్రీ లలితా అంబికా దేవి ఆలయాలకు పునః నిర్మాణంతో కొత్త శోభ



చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరు మండల కేంద్రంలోని ట్రంకు రోడ్డులోని శ్రీ నాగేశ్వర స్వామి,శ్రీ లలిత అంబికా దేవి సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన ఆలయాలకు కొత్త శోభ సంచరించుకుంతుంది. నిత్యం పూజులు చేస్తూ భక్తులతో కళకళలాడుతున్న ఈ ఆలయానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్దలు, స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు,భక్తులు యువత ఆలయ అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. కొంతమంది ఆలయ అభివృద్ధి కమిటీగా ఏర్పడి 30 లక్షల రూపాయలు ఖర్చుతో ఆలయాన్ని పునః నిర్మాణం పనులు చేపట్టారు.నాగేశ్వర స్వామి గోపురం,లలితా అంబికా దేవి గోపురం,ఆలయావరణంలో మంటపం,ధ్వజస్తంభం, నవగ్రహాల మంటపం పనులు రాజమండ్రికి చెందిన శిల్పాకారులతో సుందరంగా పనులు చేయిస్తున్నారు. గర్భగుడిలో గ్రానైట్ రాయితో నిర్మిస్తున్నారు. ఆవరణంలో రెండు వ్యాపార గదులను తొలగించి విశాలంగా చేశారు.ఆలయం చుట్టూ ప్రహరీ గోడ పెంచే ఏర్పాట్లు జరుగుతున్నాయి.మరో రెండు మూడు నెలల్లో ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. కార్తీక మాసం,శ్రావణమాసం మాఘమాసం నెలలో ఆలయంలో నిత్యం భక్తులతో కితకిటలాడుతుంది.

# గనుల సమస్యను ప్రధాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

**జై భారత్ రెడ్డికి బిజెపి నాయకురాలు మాధవి హామీ**



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: రైల్వే కోడూర్ మంగంపేట గనుల విస్తరణ అభివృద్ధికి సహకరించిన మంగంపేట పాల్వరైసింగ్ మిల్లుల యజమానులకు మంగంపేట ప్రజానీకం అభివృద్ధికి సహకరించాలని హైదరాబాద్ భాగ్యనగరం బిజెపి నాయకురాలు కొంపల్లి మాధవిలతను ఎన్డీఏ బిజెపి మంగంపేట నాయకులు జై భారత్ రెడ్డికి తీసుకువెళ్లిన మంగంపేట గనుల సమస్యలకు సానుకూలంగా స్పందించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లి మంగంపేట గనుల సమస్యపై స్వయంగా తానే మంగంపేటకు వచ్చి మంగంపేట సమస్యలపై పరిశీలన చేసి భారత ప్రధాని నరేంద్ర మోదీకి తెలిపి పరిష్కారానికి కృషి చేస్తామని మాధవి లత తెలిపారని బిజెపి రాష్ట్ర నాయకులు తెలపడం జరి గిందని మంగంపేట ముడికనిజాన్ని విదేశాలకు ఎగుమతి ఆపివేసి స్థానిక పాల్వరైసింగ్ మిల్లులకు ముడికనిజాన్ని అందిస్తామని స్పష్టం చేశారని కార్యా చరణలో భాగంగా మంగంపేట మైనింగ్ రాయి అమ్మకాలు నిలిపివేయడం జరిగిందని జై భారత్ రెడ్డి స్పష్టం చేశారు మంగంపేట సమస్యల పరిష్కా రంలో ఎన్డీఏ ప్రభుత్వం కిషన్ రెడ్డి కృషి కార్యరూపంలో కళ్ళముందు కనిపిస్తుందని జాతీయ గనుక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కొనియాడారు.

# పశువుల అక్రమ విక్రయాలను విశ్వహిందూ పరిషత్ అడ్డగింత




కలికిరి, మేజర్‌న్యూస్: కలికిరిలో అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న గేదెలను విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అడ్డుకోవడం జరిగింది. కలికిరి నగరం నందు అక్రమంగా ఒకే లారీలో దాదాపు 37 గేదెలు కబేలాలకు తరలిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు రంగంలోకి దిగి వాహనాన్ని పోలీస్ స్టేషన్ దగ్గరికి తీసుకువెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చింతపర్తి మహేష్ జిల్లా గోరక్ష ప్రముఖ్ హరినాథ ప్రతాప్ రాజు, కలికిరి మండలం బిజెపి కన్వీనర్ విభూది నరేష్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, రమణ, మహీధర్, మహేష్, శ్రీనాథ్, విశ్వనాథ ప్రతాప్ రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులందరికీ పనులు కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

చేసుకుని సరుకుల పంపిణీకి ఆటంకం లేకుండా పంపిణీ శాతా న్ని పెంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనందున అవసరమైన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్ వంటి సర్టిఫికెట్ల జారీ పెండింగ్ లేకుండా వెంటనే జారీ చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను వేగవంతం చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి సదుపాయం కల్పించాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా చేసే పైపు లైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రఘురాం, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టులపై గురి

మొదటిపేజీ తరువాయి

ఉంటుందని పలువురు ఆశాభావం చేస్తున్నారు.

**బిజెపి జనసేన నుండి కూడా భారీగా ఆశావహులు**

నామినేటెడ్ పోస్టుల కోసం తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన బిజెపి పార్టీలలో కూడా భారీగా ఆశావహులు తమ దారిలో తాము పైరవీలు చేస్తున్నారు. పోత్తుల్లో భాగంగా ఎన్నికలలో కలిసి పనిచేయడంతో టిడిపితో పాటు కాకపోయినా ఎన్నో కొన్ని నామినేటెడ్ పోస్టులు పొందేందుకు ఇప్పటికే తమ పార్టీ అధిష్టానాల వద్ద అప్లికేషన్లు సమర్పించుకున్నట్లు సమాచారం. మరి టిడిపి తో పాటు అన్నమయ్య జిల్లాలో జనసేన బిజెపి పార్టీలలో ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కుతాయో అని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి చూడాలి ఎవరికి అధిష్టానం న్యాయం చేస్తుందో, ఎవరి ఆశలు నెరవేరుతాయో వేచి చూడాలి..

## కుప్పం పర్యటనలో చంద్రబాబుతో పాటు పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం మేజర్ న్యూస్ మంగళవారం రోజు కుప్పం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత మొదటిసారి కుప్పం నియోజక వర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవాణా,క్రీడ,యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పలు కార్యక్రమాలలో మంత్రివర్యులు మండిపల్లి పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన చమర్తి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఉండవల్లిలోని తన నివాసంలో తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్య క్షులు చమర్తిజగన్‌మోహన్‌రాజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లా డుతూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని నారా లోకేష్ సూచించి నట్లు ఆయన తెలియజేశారు. ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, కష్టపడ్డ ప్రతి కార్య కర్తను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తూ వారికి సమస్యలు లేకుండా చూడాలని, అలాగే రాజంపేట పార్లమెంటులో టిడిపిని మరింత బలోపేతం చేసి భవిష్యత్తులో అన్ని స్థానాలు గెలుచుకునే చర్యలు చేపట్టాలని నారా లోకేష్ సూచించినట్లు చమర్తి జగన్మోహన్‌రాజు తెలియ జేశారు.

## భూసార పరీక్ష - రైతులకు శ్రీరామ రక్ష



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని లింగాల గ్రామంలో భూసార పరీక్ష నిమిత్తం సేకరిస్తున్న మట్టి నమూనాలను పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయధికారి రమేష్ తో కలిసి పరిశీలించారు. ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరానికి లింగాల మండలానికి 630 మట్టి నమూనాలను లక్షంగా నిర్దేశించారాని, రైతు భరోసా కేంద్రం సిబ్బందికీ వివరించారు.మట్టి నమూనాలను రైతుల పొలాల నుంచి సేకరించి భూసార పరీక్ష కేంద్రంకు పంపే ప్రక్రియను లింగాల మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్ర సిబ్బందికి తెలిపారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది సమస్యాత్మక నేలలను గుర్తించి వాటి పైన ప్రత్యేక శ్రద్ధ వహించి మట్టి నమూనాలను సేకరించవలసిందిగా తెలిపారు. లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు ఈ భూసారా పరీక్షలు చేసుకోవడం వలన భూమిలో ఉన్నటువంటి ఎరువుల లభ్యత గురించి తెలుసుకోవచ్చు మరియు భూమి కి మట్టి పరీక్ష ద్వారా ఎంత మోతాదు లొ ఎరువులు వేసుకోవాలి అని తెలుసుకోవచ్చు అని తద్వారా రసాయనిక ఎరవులు అవసరం మేరకే వాడుకొని సాగు ఖర్చులు తగ్గించు కొవచ్చుని తెలిపారు. మట్టి పరీక్ష ద్వారా భూమికి అనువైన పంటలను తెలుసుకోవచ్చు. మట్టి పరీక్ష ద్వారా ఆమ్ల నేలలు మరియు క్షార నేలలను గుర్తించి వాటి పరిష్కారం చేయవచ్చును. రైతులు రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి మట్టి నమూనాలు తీయించుకోవాలని కోరడమైనది. కార్యక్రమం లొ గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రీజినల్ డైరెక్టర్



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా బి. కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయాన్ని అనంత పురం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ పి.వి.వి.ఎస్ మూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించి, అధికారులతో సమావేశం నిర్వహించారు. బి. కొత్తకోట పట్టణంలో ఉన్న సమస్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. నగర పంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యంపై నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, మేనేజర్ రమాదేవి, ఆర్ఐ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతలమయమైన కడప బైపాస్ రోడ్

### ఇబ్బందుల్లో వాహనదారులు



ముద్దనూరు మేజర్ న్యూస్ ముద్దనూరు కడప బైపాస్ రోడ్ లో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది, వాహనదారులు గాని, ద్విచక్ర వాహనదారులు గాని రాత్రి సమయంలో ప్రయాణించాలంటే అరచేతి లో ప్రాణాలు పెట్టుకోవసిందే , వర్షాకాలంలో అయితే రోడ్ పైన వర్షపు నీరు చేరి రోడ్‌కు, గుంతకు తేడా కనిపించడంతో రాత్రి సమయాలలో వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు, కడప, అనంతపురం బైపాస్ రోడ్ కావడంతో వాహనదారులసంఖ్య విపరీతంగా ఉంటుంది, కొన్నిరోజుల కిందట ఫ్యామిలీతో వెళుతున్న ఒక ద్విచక్ర వాహనం గుంతలో పడడంతో వెనుక నుండి లారీ వస్తుండగా లారీ డ్రైవర్ బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పింది, సంబంధిత అధికారులు ఆరోడ్డులో ఉన్న గుంతలను పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటి కైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందులలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో భాగంగా రెడ్డికమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్య క్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పులివెం దులలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశమైన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఈ సమావేశంలో రెడ్డి సామాజిక వర్గంలో అనేకమంది పేద రెడ్లు పడుతున్న ఇబ్బందుల గురించి తెలియచేయటం జరిగింది. అలాగే రెడ్డి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించటం జరిగింది. గవర్నమెంట్ మార్పు తరవాత రెడ్డి కార్యకర్తలకు జరిగినటువంటి అన్యాయం ఆస్తి , పంట నష్టం గురించి తెలియచేసి ఇంక రాష్ట్రంలో రెడ్డి కుటుంబ సభ్యుల మీద ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భరోసా కల్పించాలని అలాగే రెడ్డి జాతి అభివృద్ధికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది రెడ్డి జాతిలో అనేకమంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని, వాళ్లకు భరోసా ఇవ్వాలని కోరడం జరిగింది వైయస్ రాజశేఖర్ రెడ్డికి రెడ్డిలంతా ఎలా అండగా ఉన్నారో జగన్మోహన్ రెడ్డికి కూడా చేదోడు వాదోడుగా ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం లోని సోంపల్లి సచివాలయంలో సోమవారం తంబళ్లపల్లె నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాలతో టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ మరియు నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఐదు సంతకాలకు కేబినెట్ ఆమోదం ఆనందదాయకమని, రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విధులు చేపట్టిన మొదటి రోజే ప్రజల కోసం ఐదు సంతకాలు చేసిన ఘనత చంద్ర బాబుదే అని అన్నారు. చంద్రబాబు సంతకాలు చేసిన మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటి లింగ్ చట్టం రద్దు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, సామాజిక పింఛన్ల పెంపు, స్కిల్ సెన్సెస్లను కేబినేట్ సమావేశంలో ఆమోదించడం శుభపరిణామమన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి వరలక్ష్మి, జక్కల వెంకట నారాయణ,తంబాల శివన్న, కేశవులు, మణికంఠ రెడ్డి, కోనేటి ఉమ,గాండ్ల రెడ్డప్ప,కే చలపతి, కే రెడ్డప్ప, డి.నరసింహులు, సాంబశివ, రమణారెడ్డి, ఆర్ లక్ష్మీనారాయణ, ఆర్ రామ చంద్ర, ఎం శ్రీనివాసులు, ఎస్.లతీఫ్, రామానుజులు, ముకుంద,చికెన్ షఫీ,మునీంద్ర,వై రామ్మూర్తి, షామీర్ పాల్గొన్నారు.

# బేకరీ యజమానికి జరిమానా





బద్వేలు మేజర్ న్యూస్: కడప జిల్లా బద్వేలు సిద్ధవటం రోడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రాజు బేకరీలో మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి బేకరీ యజమానికి 10000/- రూ జరిమానా విధించడం జరిగింది. నిన్నటి రోజున ఒక వ్యక్తి తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా కేక్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి పిల్లలు తిని చేదుగా ఉందని చెప్పడంతో లోపల చూస్తే మొత్తం బూజు పట్టి ఉందని గమనించి. మున్సిపల్ కమిషనర్ కృష్ణ కు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ పి.లక్ష్మి నారాయణ,వార్డు సానిటరీ సెక్రటరీలు మరియు సిబ్బంది బేకరీలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బద్వేలు మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని బేకరీలు, హోటల్లో, రోడ్ల పైన ఆహారానికి సంబంధించిన, నిర్వాహకులు ఆహార భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణంలో డయేరియా కేసులు కూడా పెరుగుతున్నా యని ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

# "బొల్లి మచ్చలు" అంటు వ్యాధి కాదు

## డెర్మటాలజీ డాక్టర్ పెంచలయ్య




కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్ : బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఒకరికి సంక్రమించే అంటూ వ్యాధి కాదని జిజిహెచ్ (రిమ్స్) డెర్మటా లజి విభాగాధిపతి డాక్టర్ పెంచ లయ్య పేర్కొన్నా రు.మంగ ళవారం ప్రపంచ విటిలిగో డే (బొల్లి మచ్చ దినోత్సవం) సందర్భంగా కడప జిజిహెచ్ లోని చర్మ వ్యాధుల (డెర్మటాలజీ) విభాగంలో సంబంధిత హెచ్.ఓ.డి. డా. పెంచలయ్య ఆధ్వర్యంలో.. బొల్లి మచ్చలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఇంకొకరికి సంక్రమించే జబ్బు కాదని, వంశపారపర్యంగా కూడా వచ్చే వ్యాధి రాదని, వివాహానికి బొల్లి వ్యాధి ఎలాంటి అడ్డుకాదని వివరించారు. బొల్లి మచ్చల వలన ఒక వ్యక్తి శారీరక, మానసిక సౌరర్థ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటోబోదన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే చర్మవ్యాధుల నిపుణుల పర్య వేక్షణలో వైద్యం చేయించు కోవాలని సూచించారు. కావట్టి తెల్ల మచ్చలు, బొల్లితో ఉన్న వారి పట్ల వివక్షతను చూపకుండా.. సమాజంలో అందరితో సమానంగా ఆధరించాలన్నారు. వారిని అందరితో కలివిడిగా ఉండేలా మాన సిక ధైర్యాన్నిచ్చి చికిత్స చేయించేందుకు సహకరించాలని కోరారు. ఈ అవగా హన కార్య క్రమంలో డెర్మటాలజీ విభాగం వైద్యలు డా. సుభాషిణి, డా. నరో త్తమరెడ్డి, డా. శిరీష, డా. జ్యోతి, డా. శ్రవణ్ కుమార్ రెడ్డి, పిజి వైద్యులు, మిగతా వైదులు తదితరులు పాల్గొని ప్రజాల్లో అవగాహన పెంపొందించారు

# గ్రామ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్

కడప సిటి మేజర్‌న్యూస్: ఏపీ గ్రామ సేవకుల సహాయకుల సంఘం సిద్ధవటం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మాట్లా డుతూ గ్రామ సేవకులు తాతల ముత్తాతల కాలం నుంచి పనిచేస్తున్నారని గుర్తు చేశారు .అలాగే ప్రతి ఎలక్షన్స్ లో గ్రామ సేవకుల పాత్ర కీలకమైందని తెలిపారు. అలాంటి వారికి ఎన్నికల్లో చాలామందికి డబ్బులు ఇవ్వలే దన్నారు. అలాగే నామినీలగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలని వారు కోరారు. అలాగే స్థానికంగా గ్రామ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల ఎంఆర్ఓ వినతి పత్రం సమర్పించా మన్నారు కొత్తగా ఎన్నికైనటువంటి ప్రభుత్వం వీఆర్ఏ సమస్యలను పరిష్కరించాలని వారి విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి వెంకటసుబ్బయ్య సుధాకర్ ,కిషోర్ , రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో రామకృష్ణ



కలికిరి మేజర్‌న్యూస్ : వర్షాకాలంలో సీజనల్ వ్యా ధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఎంపీడీవో రామ కృష్ణ మండలస్థాయి అధికారు లకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో పారిశుద్ధ్యం, త్రాగునీ టి సౌకర్యంపై పంచాయతీ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని పంచాయతీలలో పారిశుద్ధ్యం పై దృష్టి సాధించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, దోమల ప్రబలకుండా ఫ్లోరినేషన్ చేయాలని, డ్రైనేజ్ కాలువలు పరిశుభ్రం చేయాలని, గ్రామాల్లో త్రాగునీటి వాటర్ ట్యాంకులను 15 రోజులకు ఓసారి బ్లీచింగ్ తో శుభ్రం చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తో సమన్వయం చేసుకొని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకునేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి పరుశురాం , పంచాయతీ సెక్రెటరీ లు, ఏఎన్ఎంలు,ఆశలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన ఎలా ఉంటుందో ఏపీ ప్రజలు చూడబోతున్నారు

## ఎమ్మెల్యే షాజహాన్ భాషా సోదరుడు జంషీర్




మదనపల్లె, మేజర్‌న్యూస్ : సంక్షేమ పాలన ఎలా ఉంటుందో ఏపీ ప్రజలు ప్రత్యక్షంగా చూడబోతున్నారని,ఇందుకు చంద్రబాబు నాయుడు తొలి మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోదరుడు సయ్యద్ జంషీర్ పేర్కొన్నారు. మంగళవారం 28వ వార్డు సచివాలయం నందు టిడిపీ ఇంచార్జ్ గౌస్ అజాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిత్రపటాలను టిడిపి నాయకులు,కార్యకర్తలు సమక్షంలో పండుగ వాతావరణంలో ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా జంషీర్ హాజరు కాగా,టిడిపి యువ నాయకులు జోళపాలెం దేవేంద్ర (చిన్ని) విచ్చేశారు.ఈ సందర్భంగా జంషీర్ మాట్లాడుతూ ఏపీలో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంక్షేమ పాలనపై దృష్టి సారించారన్నారు.చంద్రబాబు అనుభవం,ముందుచూపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాయన్నారు.అనంతరం వార్డు ఇంఛార్జ్ గౌస్ అజాం,మాజీ కౌన్సిలర్ సహజీవన్ బాబు,జోళపాలెం దేవేంద్ర (చిన్ని)లు మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని పూర్తిచేయడం ద్వారా సీఎం చంద్రబాబు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తారన్నారు.అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అర్హులందరికీ అందజేసి పారదర్శకమైన పాలన అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఇకపోతే మదనపల్లి సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా శ్రీకారం చుట్టారన్నారు.ప్రజా సమస్యల పరిష్కరించడంలో జహా ఎల్లప్పుడూ ముందుంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శేషాచలపతి నాయుడు, అఫ్రోజ్, నౌషాద్, నాసిర్, అయూబ్, ఇమామ్, ఖాశీం, అయూబ్, స్థానిక సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్,మిట్స్ కళాశాలల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మిట్స్ కళాశాల, ఎన్టీఆర్ ట్రస్ట్, తిరుపతి వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరమన్నారు.రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం.ఇదొక నిస్వార్థమైన చర్య,సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా అన్నారు.రక్తదానం చేయడం లోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలని,అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుందన్నారు.గణాంకాల ప్రకారం మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరమవుతుంది, కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నారన్నారు.ఇందుకు కారణాలు చాలా ఉండొచ్చు,అయితే కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చనే భయంతో వెనకడుగు వేస్తున్నారు.వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలురకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఆసక్తితో ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది రక్తదానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోష్న చౌదరి, డాక్టర్ బద్రి, ఎన్.టి.ఆర్ ట్రస్ట్ డాక్టర్ చెన్నయ్య,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులపై పని భారం మోపడం ఎంతవరకు సమంజసం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పింఛన్ల పంపిణీ సచివాలయ ఉద్యోగుల ద్వారా చేయాలన్న మంత్రివర్గ నిర్ణయం కారణంగా సచివాలయ ఉద్యోగులపై పని భారం పెరుగుతుందని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వైయస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రజల నుంచి ఎలాగైనా దూరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వలంటీర్లు చేసే పనిని1.40 లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో చేయించాలనుకోవడం అవివేకమన్నారు. ఎన్నికల సందర్భంగా వలంటీర్లుకు నెలకు రూ 10 జీతం ఇస్తామని ప్రకటించిన చంద్రబాబు ఆ వలంటీర్ వ్యవస్థను ఎత్తివేయడం విడ్డూరమన్నారు. గతంలో జన్మభూమి కమిటీ లను ఏర్పాటుచేసి కేవలం తెలుగుదేశం కార్యకర్తలకే ఆ కమిటీ లల్లో అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపి కార్యకర్తలే జన్మభూమి కమిటీలు నిర్వహించేవారని వలంటీర్ వ్యవస్థలో అన్ని పార్టీలకు సంబంధించిన వారు ఉన్నారని పేర్కొన్నారు అటువంటి వ్యవస్థను రద్దు చేయడం చంద్రబాబు విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ ఇరువురికి తీవ్ర గాయాలు



పుల్లంపేట మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం జాతీయ రహదారిలో ఉన్న పుల్లంగేరు బ్రిడ్జి మీద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముందు వెళుతున్న ట్రాక్టర్ ని లారీ ఓవర్టేక్ చేయబోయి వెనకనుంచి ట్రాక్టర్ ట్రాలీని తర్వాత ట్రాక్టర్ ఇంజన్ ని ఢీకొనడంతో ఒక మహిళ తీవ్రంగా గాయపడగా మరొక వృద్ధుడు , కూలీలుస్వల్పంగా గాయపడ్డారు.వివరాలకెళితే రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లె ఎస్టి కాలనీ చెందిన సెనగ జాను మరియు అతని భర్త, ఆళ్లగడ్డ జిల్లా మందలూరు గ్రామానికి చెందిన బాలికాళ్ళ దస్తగిరి మరి కొందరు కూలీలతో కలిసి ట్రాక్టర్లో రాజంపేటలో మామిడికాయలు పోయడానికి వెళుతుండగా పుల్లంపేట జాతీయ రహదారిపైకి లోని పుల్లంగేరు బ్రిడ్జి మీదికి రాగానే ఆరూర్ నుండి గిద్దలూరు వెళుతున్న లారీ టిఎన్ 34 ఎంఏ 77 55 లారీ ముందు వెళుతున్న ట్రాక్టర్ ను ఓవర్టేక్ చేయబోయి వెనక నుండి ఢీకొని మళ్లీ ముందుకు వెళ్లి ట్రాక్టర్ ఇంజన్ ను కూడా ఢీకొనడంతో ట్రాక్టర్లో ఉన్న ట్రాక్టర్ లో ఉన్న కూలీలందరూ ఎగిరి కింద పడ్డారు. కింద పడడంతో ట్రాక్టర్ లో ఉన్న సెనగ జాను అన్న మహిళ తీవ్రంగా గాయపడి గాయపడింది దస్తగిరి మిగిలిన కూలీలు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108 కి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పుల్లంపేట ఎస్సై రఘురాం గాయపడ్డ సెనగ జానును, దస్తగిరిని మరికొందరి కూలీలను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

### డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్



బద్వేలు రూరల్, మేజర్‌న్యూస్: మంగళవారం బద్వేలుమండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, శ్రీకృష్ణదేవరాయల నగర్ వార్డు సచివాలయం నందు ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ సందర్శించి సీజనల్ వ్యాధుల పైన, అడల్ట్ బి.సి.జి వ్యాక్సినేషన్ పైన స్టాప్ డయేరియా కార్యక్రమంపైన సమీక్షించడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైనటువంటి మలేరియా డెంగ్యూ,చికెన్ గుణ్య మరియు 0–5 చిల్డ్రన్స్ లో ఎక్కువగా డయోరియా కేసులు ఈ సీజన్లో వచ్చేదానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి ప్రతి ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి మున్సిపాలిటీ అయితే మే గ్రామీణ ప్రాంతంలో అయితే పైపు లీకేజీ నీటి నిల్వ గుంటలు లేకుండా చూసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనాలన్నీ పేర్కొనడమైనది,ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతంలో ఒకటి జూలై 2024 నుండి 31 ఆగస్టు20 24వ తేదీ వరకు జరుగు స్టాప్ డయోరియా క్యాంపెయిన్ లో భాగంలో ప్రతి ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ప్రజలకు డయోరియా పైన సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించి, జ్వరం కేసులు గాని డ్రైవర్ కేసులు రిపోర్ట్ అయిన వెంటనే పై అధికారులకు తెలియజేయవలసినదిగా పేర్కొనడమైనది,ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య మాట్లాడుతూ, గ్రామీణ పట్టణ ప్రాంతం నందు గ్రూప్ సమావేశాలు నిర్వహించి డయోరియా పైన సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు చైతన్య పరచవలసినదిగా పేర్కొనడమైనది, అదేవిధంగా పి.సి.పి అండ్ యాక్ట్ పైన ఆడైనా మగైనా ఇద్దరు సమానులే స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ జరుగుతే కఠినమైన చర్యలు తీసుకొనబడునని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ ఆదేశాలు ఇచ్చారుఎ. అనంతరము గాంధీనగర్, కృష్ణదేవరాయ వార్డు సచివాలయంలో సందర్శించి మలేరియా మాసత్సవాలు భాగంలో ప్రజలకు మలేరియా వ్యాధి యొక్క వ్యాప్తిని గురించి సబ్ యూనిట్ అధికారి బ్రహ్మజి వ్యాధి పైన లార్వా, నివారణ కోసము క్రిమి హారకము చేయించి ప్రజలను చైతన్య పరచడమైనది, ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ సౌమ్య డాక్టర్ శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటెడ్ బి.వెంగయ్య సబ్ యూనిట్ అధికారి బ్రహ్మజీ హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సూపర్వైజర్స్ ఏ.ఎన్.ఎంలు ఆశా కార్యకర్తలు వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ని కలిసిన టిడిపి నేత, వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి(బాబు రెడ్డి)



వీరబల్లి మేజర్‌న్యూస్ : విజయవాడలోని వెలగపూడిలో ఉన్న సెక్రటేరియట్ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబుని వీరబల్లి టిడిపి నాయకులు, వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి(బాబు రెడ్డి) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని, రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాట ప్రకారం 4 వేలకు పెన్షన్ పెంపు

### సీఎంకి కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



చెన్నూరు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీ మేరకు 3 వేల నుండి నాలుగు వేలు రూపాయలకు పెన్షన్లు,వికలాంగులకు 6 వేలు ఇవ్వాలని మొదటి మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్నారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్బంగా మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 65.3 లక్షల మంది పెన్షనర్లకి సచివాలయం సిబ్బందితో ఇంటివద్దకె పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇచ్చిన మాటప్రకారం 1000 రూపాయలు ఏప్రిల్,మే, జూన్ నెల బకాయిలుగా పరిగనించి జులై నెలలో 7వేలు రూపాయలు అందజేస్తున్నామన్నారు.ఎన్నికల్లో చంద్రబాబు మాట ప్రకారం ప్రతి అవ్వకు,తాతకు టీడీపీ కార్యకర్తలు,నాయకులు యింటి వద్దకు పోయి చెప్పారని,చెప్పిన మాట ప్రకారం డిఎస్సి ,ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు,పెన్షన్లు పెంపు, అన్నా కాంటీన్ల పునరుద్దరణ, స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి అమలుపరుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు, కార్యకర్తలు,తరుపున కృతజ్ఞతలు తెలిపారు.వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవ్వాతాతలకు 1000 రూ నాలుగు దఫాలుగా ఇచ్చారని గుర్తు చేస్తూ సమర్థతకు, పరిపాలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిదర్శనం అని కొనియాడారు.

## జగన్‌కు అసాధారణ బద్రత సమంజసం కాదు..

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి 986 మంది బద్రత సిబ్బందితో అసాధారణ రీతిలో ప్రభుత్వం బద్రత కల్పించడం సమంజసం కాదని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడారు. జగన్ కు తాడేపల్లి నివాసం వద్ద 934 మంది, హైదరాబాద్ లోటస్ పాండ్ వద్ద 9 మంది, ఇడుపులపాయలో 33 మంది, పులివెందులలో 10 మందితో బద్రత కల్పించడం సహేతుకం కాదన్నారు. జగన్ కూడా ప్రస్తుతం ఒక ఎమ్మెల్యే మాత్రమే.. మిగతా ఎమ్మెల్యేలకు కల్పించిన విధంగా జగన్‌కు బద్రత కల్పించాలని తులసిరెడ్డి సూచించారు.

**ఎమర్జెన్సీ..**

50 ఏళ్ల కిందట అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ గురించి ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ ప్రస్తావించడం శోచనీయమని తులసిరెడ్డి అన్నారు. ఎమర్జెన్సీ 21 నెలలు మాత్రమే కొనసాగిందని, అయితే గత 10 ఏళ్ల (120 నెలలు) నుంచి అప్రకటిత ఎమర్జెన్సీ అమలతోందన్నారు. దేశ ప్రధాని మోడీకీ చిత్తశుద్ధి ఉంటే అప్రకటిత ఎమర్జెన్సీ నుండి దేశానికి విముక్తి కలిగించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పీహెచ్ డి ప్రవేశాల ఇంటర్వ్యూలు

### పరిశీలించిన వైవియూ వి.సి.



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: ఏపీఆర్సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు పీహెచ్డీ ప్రవేశాల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. మంగళవారం జరిగిన మ్యాథ మెటిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకురాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. వైవియుతోపాటు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాల యాల సబ్జెక్ట్ నిపుణులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , రిజిస్ట్రార్ ఆచార్య వై. పి వెంకటసుబ్బయ్య ఇంటర్వ్యూలు జరిగే తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వై వి యు ప్రవేశాల సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 26 వ తేదీన గణితం కొనసాగుతుందని 27 తేదీన సైకాలజీ సబ్జెక్టుకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

## బుచూపల్లి లో దోమల నివారణ కొరకు సైఫెనోత్రిన్ పిచికారీ

### జిల్లా మలేరియా అధికారి మనోరమ



తొండూరు, మేజర్‌న్యూస్ : మలేరియా వ్యతిరేక మాసోత్సవము సందర్భంగా తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచూపల్లె లో జిల్లా మలేరియా అధికారి. శ్రీమతి. మనోరమ ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవము సందర్భంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి. శ్రీమతి. మనోరమ మట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా. బోదకాలు, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు దోమల ద్వారా వస్తాయి అని దోమల వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, డ్రై డే పాటించు విధానము: మన ఇంటిలోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్లు పెట్టును దోమ గుడ్ల నుండి లార్వా నుండి దోమగా మారుటకు 10 రోజుల సమయం పట్టును లార్వా దోమగా మారక ముందే 7వ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయపీచుతో బాగా శుభ్రపరచి, కడిగి ఆరబెట్టవలయును. బాగా ఆరబెట్టిన తర్వాత నీటిని నింపుకొన వలెను. మనోరమ అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ, మనం సాధారణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచుకుంటాం. అందులో భాగంగా పైన తెల్పిన విధంగా వారమునకు ఒకసారి తొట్లు, బావలు, డ్రమ్ములు మొదలగువాటిని శుభ్రపరిచిన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చు లేని విధానం. సులభముగా చేసుకొనవచ్చును. ఎటువంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదు. ఊరిలో అందరూ ఒకేరోజు డ్రైడేని పాటించిన డెంగ్యూ, మలేరియా జ్వరలను సమర్ధవంతంగా అరికట్టవచ్చును. అని సిద్ధయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ.అధికారి శంకర్ రెడ్డి సి. హెచ్. ఓ. రమణమ్మ. హెల్త్ ఎడ్యుకేటర్. మల్లయ్య ఆరోగ్య కార్యకర్త మంజుల ఆశా కార్యకర్తలు గంగా గౌరి, సునీత పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### ఉమ్మాల రాజు సుబ్బరాజు



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు రాజకీయ ప్రస్థానంలో మహోన్నతమైన ఆలోచనలతో అలుపెరగని సేవలందించిన ఘనత ముక్కారూపానందరెడ్డికి మాత్రమే దక్కుతుందని రైల్వే కోడూరు బొమ్మ వరం సీనియర్ నాయకులు ఉమ్మల రాజు సుబ్బరాజు తెలిపారు. సేవే లక్ష్యంగా సామాజిక సేవాగుణంతో ఉన్నతమైన ఆశయాలతో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ స్థాపించి నిస్స హాయ స్థితిలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు దేవాలయాలు నిర్మాణాలకు చదువుకునే విద్యార్థులకు కోట్లాది రూపాయలు విరాళాలు అం దించి ప్రజల మనసును గెలిచి సేవా గుణానికి రాజకీయ బలం తోడైతే నియో జకవర్గ అభివృద్ధి నియోజకవర్గంలోని పేద ప్రజలకు నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి మరి ఎక్కువగా మెరుగైన సేవలు అందించవచ్చు అని సదుద్దేశంతో చంద్రబాబు పవన్ కళ్యాణ్ సహకారాలతో రైల్వే కోడూరు తెలుగుదేశం ఎన్డీఏ కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌ని గెలిపించుకుని రైల్వే కోడూరులో కార్యకర్తలను ఆదరించి హక్కును చేర్చుకుని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న రైల్వేకోడూరుకి ఎన్డీఏ కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన కార్యకర్తలతో భేటీలు నిర్వహించి కూటమి సీనియర్ నాయకులకు యువతకు సయోధ్య కుదిర్చి రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరవ శ్రీధర్‌ను నిలబెట్టుకొని గెలిపించిన ఘనత ముక్కారూపానందరెడ్డికే దక్కుతుందన్నారు. విజయవాడ గనులశాఖ మంత్రి కార్యాలయం నందు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రని కలవడం జరిగిందని రైల్వే కోడూరు రాజకీయ పరిస్థితులను నిరుద్యోగ యువత గురించి వివరించి రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కారూపానంద రెడ్డి నాయకత్వంలో యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని కోరడం జరిగిందని బొమ్మ వరం బొమ్మల రాజు సుబ్బరాజు తెలిపారు.

# వేలాది కోట్లు నిధులు అభివృద్ధి పనుల పేరిట దుర్వినియోగం

## అనర్హులకు గన్ లైసెన్సులు
## గండిలో అన్నదానానికి ఇచ్చిన దాతల విరాళాలు పై ఎంక్వైరీ చేయిస్తాం
## పులివెందులలో జగనన్న కాలనీలో 50 శాతం మంది అనర్హులకే ఇండ్లు
## టిడిపిఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మండిపాటు

మొదటిపేజీ తరువాయి

చేయడం జరిగిందన్నారు .పాడా పూర్తిగా అవినీతిలోకి కూరుకుపోయిందన్నారు. సింహాద్రిపురం ఎస్సైగా పనిచేస్తున్న అనిల్ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పాటను కూడా పెట్టనీయకుండా చేశారని పాట పెడితే ప్రచారం చేయనినని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై దౌర్జన్యం చేశారన్నారు. ఒక ఎమ్మెల్సీగా ఉన్న తనను ఓటు వేయడానికి వెళితే ఇక్కడి నుంచి వెళ్ళిపో అని తనపై కూడా దౌర్జన్యం చేశారన్నారు. ఎస్సై గతంలో ఎస్సీ కార్పొరేషన్ పేరుతో ఇనోవా వాహనాన్ని తన తల్లి పేరు మీద తీసుకున్నాడని అప్పుడు తాను ఫిర్యాదు చేస్తే ఎస్ఐని సస్పెండ్ చేయడం కూడా జరిగిందని ఆయన గుర్తు చేశారు. మట్కాజూదరులతో చేతులు కలిపి పులివెందులలో జూదాలను ప్రోత్సహించారన్నారు. అదే విధంగా గండి ఈవో ముకుందా రెడ్డి గండిలో జరిగే పను అభివృద్ధి పనులలో, చివరకు భక్తులకు అన్నదానానికి ఇచ్చే సొమ్మును కూడా కాజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇష్టానుసారంగా తుపాకుల లైసెన్స్ ఇవ్వడం జరిగిందని, ప్రాణహాని ఉన్నవారికి ఇవ్వకుండా ఉన్నత స్థాయి అధికారులు తుపాకీ లైసెన్స్ తో పాటు గన్మెన్లను కూడా కేటాయించారని ఇలాంటి అధికారుల పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీరిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .అలాగే పులివెందులలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదు అని కక్ష సాధింపు చర్యలకు పాల్పడమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాయంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. పులివెందులలో జగనన్న కాలనీలో 50 శాతం మంది అనర్హులకే ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో వుంటూ ఎన్నికలలో వైసిపికి పని చేసిన ప్రవీణ్‌రెడ్డి

నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రవీణ్ రెడ్డి టిడిపిలో వుంటూ వైసిపి కి ఎన్నిక లలో పనిచేశారని తెలుగు యువత నాయకులు నల్లబోతుల నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రవీణ్ ఏ పార్టీకి పనిచేశారో, ఆయన వర్గంలోని అందరిని ఎందుకు వైసీపీలోకి పంపించావో టిడిపి రాష్ట్ర నాయకులు అంత గమనిస్తున్నారని తెలిపారు. ఎన్నికల జరిగే ఒక నెల కూడా కాలేదు ఇప్పుడే తానే ఇన్చార్జ అయినట్లు అధికారంతో అందరిని బెదిరిస్తూ మాట్లాడడం మంచిది కాదన్నారు. గతంలో జరిగిన అన్ని సర్వేల్లో పెద్దాయన పేరే ఎక్కువగా రావడంతో పెద్దాయనకు పదవి, టికెట్ ఇచ్చారని ప్రజలు కూడా వరదరాజుల రెడ్డికే మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించారన్నారు. టికెట్టు రాలేదని కక్షతో ఆయన దగ్గర ఉన్న వర్గం అంత వైసీపీలో చేర్పించావన్నారు. ఎన్నికల్లో కూడా వైసీపీకే ఓట్లు వేయాలని ప్రజల అందరికీ చెప్పి ఓట్లు వేయించావన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి టిడిపిలో ఎప్పటికీ మంచి ఆదరణ ఉంటుందన్నారు. ప్రవీణ్ పార్టీ కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. అధికారులపై ఇలాంటి బెదిరింపులు పనికిరావన్నారు. ఆయన మీద పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీని నష్టపరచకుండా ప్రజలందరికీ సేవ చేసే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ హౌసింగ్ బోర్డ్ మెంబర్ కామిశెట్టి బాబు, మాజీ కౌన్సిలర్ తలారిపుల్లయ్య, టిడిపి నాయకులు సత్యనారాయణ, బాబు, జనసేన నాయకులు సుంకర మురళి పాల్గొన్నారు.

# నగర పంచాయతీలో మంచినీరు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి



తీసుకుంటామని ఎవ్వరినీ ఉపేక్షించబోమని ఆయన తెలిపారు, సమావేశం జరుగుతున్నగానే 12వ వార్డు కౌన్సిలర్ బాబు లేసి నగరపంచాయతీలోని అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భారీగా అవకతవకతలు, అవినీతి చోటు చేసుకుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, స్పందించిన ఎమ్మెల్యే జరిగిన పనులపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి సమగ్రంగా విచారణ జరిపి జరిగిన అవకతవతలపై, అవినీతిపై చర్యలు తీసుకుంటామన్నారు, కమలాపురం నగర పంచాయతీ పరిధిలో డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలు ఉండకూడదని ఎక్కడైనా అటువంటి ఇబ్బందులు ఉంటే యుద్ధ ప్రాతిపదికన వాటిని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు, ప్రజల పక్షాన అధికారులు, సిబ్బంది పని చేయాలని మరో ఆలోచన ఉండకూడదన్నారు, అలాంటి వారెవరైనా ఇక్కడ ఉంటే వారు ఇక్కడి నుంచి వెళ్ళిపోవచ్చని హెచ్చరించారు, నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న డ్రైనేజ్ వ్యవస్థలో చాలా లోపాలు ఉన్నాయని లెవెలింగ్ లేకుండా పనులు చేపట్టడంతో ఈ సమస్యలు వచ్చాయన్నారు, బస్టాండ్ ఆవరణంలో శివాలయం వద్ద డ్రైనేజ్ నీరు రోడ్లమీద పారుతుందని అది ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో అధికారులు ఎప్పుడైనా వెళ్లి చూశారా అని ఆయన అన్నారు, నగర పంచాయతీ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు, డ్రైనేజీ మురుగునీరు నిలువ ఉండకుండా పరిశుభ్రమైన రోడ్లు విధులు ఉండేలా చూడాలని, విద్యుత్ దీపాలు సత్వరం ఏర్పాటు చేయాలని ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు, ముఖ్యంగా కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని ప్రజలు ప్లాస్టిక్ వాడి బయట పారేయడం వలన డ్రైనేజీ కాలువలలో ప్రవహిస్తూ ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు వారి ఇంటిలోని తడి పొడి చెత్త ప్లాస్టిక్ వేసేందుకు ప్రతి ఇంటికి డబ్బాలు ( టబ్బులు) పంపిణీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు శ్రీనివాసులు రెడ్డి, మహమ్మద్ సాదిక్, కౌన్సిలర్లు బాబుల్ మహమ్మద్ రఫీ, సుగంది సలీల సుదర్శన్ రెడ్డి పోలయ్య రాజేశ్వరి రిహానా టిడిపి మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, జంపాల నరసింహారెడ్డి కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి ఎల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు రాజారెడ్డి శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు నియోజకవర్గంలో ఎన్నికల నిధులు స్వాహా..!

మొదటిపేజీ తరువాయి

జరిగిన ఎన్నికల నందు కూడా ఓ ఎన్నికల నిర్వహణ అధికారి దీర్ఘకాలికంగా తిష్ట వేసి ఉన్నందున ఈ అవినీతి అవకాశం ఏర్పడింది. ఈయన గారు స్థానికుడు. గత ఎన్నికల్లో కూడా ఎన్నికలు విధులు నిర్వహించిన సిబ్బందికి రెమ్యూనరేషన్ ఇవ్వకుండా ఉద్యోగులకు శఠగోపం పెట్టారు. ఈయన గారి వ్యవహార శైలి ఓ ప్రత్యేకం.కావున ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఎన్నికల విధులు నిర్వహించిన అన్ని స్థాయి ఉద్యోగులకు రెమ్యూనరేషన్ తక్షణం చెల్లించాలని. ఎన్నికల నిర్వహణకు అయినటువంటి సామాగ్రి కొనుగోల విషయంలో పూర్తిస్థాయి విచారణ జరపాలని అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# ఎమ్మెల్యేగా తండ్రి విజయం

## మొక్కులు చెల్లించిన తనయుడు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి శాసనసభ్యులుగా మహమ్మద్ షాజహాన్ బాషా ఎన్నికైన సందర్భంగా మదనపల్లి మండలం వలసపల్లి గ్రామం నందు వెలసిన అమ్మవారికి ఆయన తనయుడు,యువనాయకుడు జునైద్ అక్బరీ మంగళవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి,101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జునైద్ అక్బరి మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులు,ప్రజల దీవెనలతో షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా విజయం సాధించారన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరుకునే నాయకుడు షాజహాన్ బాషా అని కొనియాడారు. అదేవిధంగా వలసపల్లి పంచాయతీని అన్న విధాల అభివృద్ధి చేస్తామని,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. షాజహాన్ బాషా గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూచిక బోర్డులో అన్నమయ్య జిల్లాగా పేరు మార్చిన అధికారులు

## సూర్య దినపత్రిక వార్తకు స్పందన



చిట్వేలి,మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గత మూడు సంవత్సరాలకు ముందే జిల్లా పునర్విభజన జరిగిన విషయం తెలిసినదే ఇటీవల సూర్య దినపత్రికలో మండల కార్యాలయాలలో సూచిక బోర్డులు వైయస్సార్ జిల్లాగా పేరు ఉన్న విషయం ప్రచురించడం జరిగింది మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా వైయస్సార్ జిల్లాగానే సూచిక బోర్డు అనే విషయాన్ని పత్రికల్లో వార్తలు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎంపీడీవో కార్యాలయానికి ఉపాధి హామీ కార్యాలయానికి గ్రంథాలయానికి అన్నమయ్య జిల్లాగా పేరు మార్చడం జరిగింది తక్షణమే స్పందించిన అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్న సూర్య దినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్సై హుస్సేన్



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల పరిధిలోని బైరాగుట్ట దగ్గర ఎస్సై హుస్సేన్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డు లేని వాహనాలకు జరిమానాను విధించారు. అనంతరం వాహనదారులకు తెలియజేస్తూ హెల్మెట్ లేకపోయినా, వాహన రికార్డు లేకపోయినా, వాహనాలకు సంబంధించి పత్రాలు సరిలేకపోయినా జరిమానా తప్పదని హెచ్చరించారు. అలాగే రోడ్డు మార్గంలో వాహనదారులు అపరిమితంగా ఉండాలని లేకపోతే ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని వాహనాలకు సూచించారు. అలాగే 40 వాహనాలను తనిఖీ చేయక 10రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయండి

**అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం**



మదనపల్లె,మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని అధికారులకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో భానుప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీపీ రెడ్డెమ్మ,వెలుగు చంద్ర,సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టాలని,అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు.వైద్య శాఖతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో పర్యటించి దోమలు ప్రబలకుండా,ప్రజలు అంటు రోగాలు బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో దేశానికి పట్టుకొమ్మలని,పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు.అధికారులు,సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయతో ముందుకు సాగి అభివృద్ధికి బాటలు వేద్దామని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను అమలు చేయాలి

**ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక నాయకుల డిమాండ్**



కలనపాడు:మేజర్ న్యూస్: రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయాలని రాష్ట్ర రాజధానిలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక గిరిజన జేఏసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని దళితులు గిరిజనులు అనేక సమస్యలతో అభివృద్ధికి నోచుకోక వెనుకబడినప్పటికీ గత ప్రభుత్వం దళితుల గిరిజనుల అభివృద్ధిని అటకెక్కించిన విషయం అందరికీ తెలిసిందని ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగాన్ల ఓబయ్య, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి యోహాను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పత్రికలతో మాట్లాడుతూ గతంలో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను అమలు చేసి దళితుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో దళిత గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు వంగిపురం రెడ్డన్న , దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నీలం భాగ్య రావు రాష్ట్ర నేతలు దుర్గాప్రసాద్,రెడ్డి మహిళా ఉద్యమ కారిణి రవణమ్మ, నాయకులు రాము, పోరాటము చేయడం ఎంతో ప్రతిష్టాత్మక మైనదని వారు అభినందనలు తెలిపారు.

## చైతన్య సేవా సంస్థ నందు సౌకర్యాలు భేష్

**– డిస్కవర్ ఇస్లాం ఎడ్యుకేషన్ బృందం కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని దేవతా నగర్,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు మదనపల్లిలోని డిస్కవర్ ఇస్లాం ఎడ్యుకేషన్ సెంటర్ మరియు అల్ఫలాలు స్కూల్ యాజమాన్యం మంగళవారం విచ్చేసి సంస్థను సందర్శించారు.ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ డిస్కవరీ ఇస్లాం ఎడ్యుకేషన్ సెంటర్ వారిని ఆహ్వానించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గురించి మరియు చిన్నారులు యొక్క యోగక్షేమముల గురించి వివరించారు.డిస్కవరీ ఇస్లాం ఎడ్యుకేషన్ సెంటర్ యాజమాన్యం వారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు.అంతేకాకుండా మధ్యాహ్నం అత్యధిక పోషక విలువలతో కూడిన మాంసాహార భోజనం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.అలాగే చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులకు విద్యా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు,జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మ,డిస్కవర్ ఇస్లాం ఎడ్యుకేషన్ సెంటర్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు,చైతన్య సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్,డిస్కవరీ ఇస్లాం ఎడ్యుకేషన్ సెంటర్ బృందం,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## డిప్లొమా ఫలితాలలో ఎస్ఆర్ఐటీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ 2024 మార్చి ఏప్రిల్ నెలల్లో డిప్లొమా సెకండియర్ 4వ సెమిస్టరుకు నిర్వహించిన పరిక్షా ఫలితాలలో ఎస్సారైటీ విద్యార్థులు చక్కని ఫలితాలతో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఫలితాలలో సివిల్ విభాగంలో ప్రయోగ 96.00%, బాబా మహమ్మద్ బాష 82.60%, ఈఈఈ విభాగంలో కిరణ్ కుమార్ 93.10%., వెంకట కళ్యాణ్ 93.10%, రాజుకుమార్ రెడ్డి 87.80%, భార్గవి 84.20%, ఈసిఈ విభాగంలో పవిత్ర 96.80%, నాగ సుచరిత 96.00%, స్వర్ణలత 95.30% శాతం మార్కులు సాధించి కళాశాల మొదటి, రెండు, మూడవ స్థానాలు దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా పరిక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకళ్యాన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె మేజర్ న్యూస్: గోనుమాకులపల్లి ఫీడర్ లైన్లలో మరమ్మతుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ శివదినేష్ వెల్లడించారు. వేంపల్లె మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి, అయ్యవారిపల్లి సబ్ స్టేషన్ పరిధి ఉన్న గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## నవోదయ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో రెయిన్‌బో స్కూల్ విద్యార్థి విజయకేతనం



ఖాజీపేట మేజర్ న్యూస్ నవోదయ 9వ తరగతి ప్రవేశ పరీక్షలలో వివిధ క్యాటగిర్లకు ఎంట్రన్స్ పరీక్షలు జరగగా కేవలం ఓసి క్యాటగిరీలో ఒక సీట్ ఉన్నప్పటికీ ఆ ఒక్క సీటును కైవసం చేసుకున్న రెయిన్బో స్కూల్ విద్యార్థి స్వాతిక్ రెడ్డి. ఒక నవోదయ పరీక్ష కాదు ఎలాంటి పోటీ పరీక్షల్లో అయినా విజయం సాధించడంలో రెయిన్బో స్కూల్ విద్యార్థుల తర్వాతే మరి ఎవరైనా అని గతంలో అనేకసార్లు అనేక పోటీ పరీక్షల్లో విజయాలు సాధించి ఇప్పుడు జరిగిన నవోదయ 9వ తరగతి ప్రవేశ పరీక్షలలో సీట్ కైవసం చేసుకున్న రెయిన్బో స్కూల్ విద్యార్థిని. రెయిన్బో విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ తవ్వా సుధాకర్ రెడ్డి గారు విద్యార్థిని అభినందించడం జరిగింది. నవోదయ పరీక్ష ఫలితాల్లో సీటు. సాధించిన విద్యార్థిని.స్కూలు యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయుల బృందం అభినందించడమే పాటు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెయిన్బో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా. విజయం రెయిన్బో స్కూల్ విద్యార్థులేదేని ఆయన ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం మాట్లాడుతూ స్కూలుకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థిని అభినందించడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ యల్లమ్మ తల్లిని దర్శించుకున్న సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, శివరామి రెడ్డి

**నేతలను సత్కరించిన టీడీపీ నాయకులు**



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం చెన్నం శెట్టి పల్లి నందున వెలసిన యల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో భాగంగా రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం యల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుండుపల్లి మండల ప్రజల పైన చెన్నంశెట్టిపల్లి గ్రామస్తులపైన, యల్లమ్మ తల్లి భక్తులపైన యల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సకాలంలో కురవాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం చెన్నం శెట్టిపల్లి గ్రామస్తులు, యల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యాన్ని, సుండుపల్లిటిడిపి నాయకులు శివరామిరెడ్డిని శాలవాల తో, పూలమాలలతో సత్కరించారు.అనంతరంచెన్నం శెట్టిపల్లి గ్రామస్తులు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నం శెట్టిపల్లి గ్రామస్తులు, నాగయ్య,తోట రవీంద్ర, రామాంజులు, నాగయ్య,నరసయ్య, ప్రసాద్ బాబు, మనోహర్,టిడిపి మండల నాయకులు, టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.